తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 48

పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి

మంగళవారం, 29-08-2023



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

విలేకర్లు కావలెను

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com

9391 544 889 call me


## రేపటితో ముగియనున్న ఫేజ్ 2 వేలం

### మోకిల ప్లాట్లకు నాల్గో రోజూ భారీ డిమాండ్



**జయభేరి, హైదరాబాద్ :**

మోకిల ప్లాట్ల వేలంలో నాల్గో రోజు అదే జోరు కొనసాగింది. లేఅవుట్ లోపలి ప్లాట్లకు కూడా మంచి డిమాండ్ వస్తుందని హెచ్ఎండీఏ తెలిసింది. నాల్గో రోజు గజం రేటు సుమారు రూ.56,537 పలకగా, గరిష్టంగా గజం రూ.66,000లు, కనిష్టంగా రూ.49,000 లు వచ్చిందని అధికారులు తెలిపారు. నాల్గో రోజు 60 ప్లాట్లు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. 60 ప్లాట్లకు అప్ సెట్ వ్యాల్యూ రూ.46.50 కోట్లు రాగా మొత్తం రెవెన్యూ రూ.105.16 కోట్లు వచ్చింది. మంగళవారంతో మోకిలా ఫేస్2 వేలం ప్రక్రియ ముగియనుంది. హైదరాబాద్ మోకిల హెచ్ఎండీఏ వెంచర్ ప్లాట్ల వేలానికి నాల్గో రోజు మంచి ఆదరణ లభించింది. తొలి మూడు రోజుల్లో లేఅవుట్ లో ముందు వరుసలో ఉన్న ప్లాట్లకు గజం ధర రూ.70 వేల నుంచి రూ.1,05, 000ల వరకు రేట్లు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మోకిలలో చేస్తున్న భారీ వెంచర్ లో ఫేజ్ 1 లో 50 ప్లాట్లకు వేలం నిర్వహించగా, ఫేజ్ 2 లో 300 ప్లాట్లకు వేలం కేంద్ర ప్రభుత్వ మిగతా 2 లో

## తెలంగాణ గ్రూప్4 ప్రాథమిక 'కీ' విడుదల





**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(TSPSC) నిర్వహించిన గ్రూప్4 ప్రాథమిక 'కీ' విడుదలైంది. గ్రూప్4 ప్రాథమిక కీపై ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కమిషన్ తెలిపింది. ఇక, పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్ షీట్ల డిజిటల్ కాపీలు వెబ్‌సైట్‌లో ఉంచినట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. సెప్టెంబర్ 27 వరకు అవి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. తెలంగాణ గ్రూప్4 సర్వీసుల్లో వివిధ పోస్టుల నియామకానికి సంబంధించి రాత పరీక్ష (పేపర్1, పేపర్2) జులై 1న విషయం తెలిసిందే.

**ఏపీలో 597 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో గ్రూప్1, గ్రూప్2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గ్రూప్1లో 89 పోస్టులు, గ్రూప్2లో 508 పోస్టుల భర్తీకి సోమవారం ఉత్తర్వులు మిగతా 2 లో



## ఎన్టీఆర్‌కు మరో అరుదైన గౌరవం

### శకపురుషుడి పేరుతో రూ.100 నాణెం విడుదల

**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 28 :**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావుకి జాతీయ గుర్తింపు దక్కింది స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన 100 రూపాయల స్మారక నాణెంను సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ అదినేత చంద్రబాబు, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ కుటుంబీకులు, సినీ, రాజకీయ రంగ ప్రముఖులు, ఎంపీలు హాజరయ్యారు.నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా మరో అదురైె దృశ్యం మిగతా 2 లో




## కొత్త మలుపు తిరిగిన

# ఢిల్లీ లిక్కర్ స్కాం

### ఈడీ అధికారిపై సీబీఐ కేసు

నిందితుడ్ని రక్షించేందుకు ఈడీ అధికారికి ముడుపులు.. ముడుపులు తీసుకుని చిక్కుల్లో పడిన అధికారి

ఈడీ ఫిర్యాదుతో రంగంలోకి సీబీఐ.. పలువురిపై అవినీతి కేసు నమోదు 2 లో



2 లో

## సార్ కోసం.. పంచాయితీల్లో ఏకగ్రీవ తీర్మానాలు

## దేశ రాజధాని ఢిల్లీ, ఏపీతో సహా పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాలు




2 లో



## బీఆర్ఎస్‌ను వీడుతానన్న రేఖా నాయక్..

# గంటలోపే కేసీఆర్ సర్కార్ ఝలక్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో చిత్రవిచిత్రాలన్నీ చోటుచేసుకుంటున్నాయి. ఒకేసారి 115 మంది బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించిన ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పలువురు సిట్టింగ్‌లకు మొండిచేయి చూసిన సంగతి తెలిసిందే. అయితే ఆ సిట్టింగులు పక్క పార్టీవైపు చూస్తుండటంతో రివెంజ్ పాలిటిక్స్‌కు దిగారు గులాబీ బాస్. ముఖ్యంగా ఖానాపూర్ అసెంబ్లీ టికెట్ తనకు దక్కలేదని తీవ్ర అసంతృప్తితో ఎమ్మెల్యే రేఖా నాయక్ .. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. అప్పటికే కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితతో.. మంత్రి హరీష్ రావుతో పలుమార్లు తన టికెట్ విషయమై రేఖా నాయక్ చర్చించినా ఫలితం లేకపోయింది. దీంతో వేరే మార్గం లేక ఖానాపూర్ టికెట్‌కు రేఖా నాయక్.. ఆసిఫాబాద్ టికెట్ కోసం ఆమె భర్త శ్యామ్ నాయక్ కాంగ్రెస్ నుంచి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ విషయాలను ఎమ్మెల్యే మాత్రం కొట్టిపారేస్తున్నారు. ఆ దరఖాస్తులకు తనకూ ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్యే పదవీకాలం ముగిసిన తర్వాతే అధికారికంగా తాను బీఆర్ఎస్‌కు గుడ్ బై చెబుతానని బహిరంగంగానే రేఖా నాయక్ ప్రకటించారు. ఇలా ప్రకటించిన గంటలోపే రేఖాకు కేసీఆర్ సర్కార్ ఝలక్ ఇచ్చింది. రేఖా నాయక్‌పై కేసీఆర్ రివెంజ్ తీర్చుకున్నారన్న మాట. ఖానాపూర్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ఇవ్వకుండా.. మంత్రి కేటీఆర్ మిత్రుడు, ఎన్నారై అయిన జాన్సన్ నాయక్‌కు బీఆర్ఎస్ అధిష్టానం ఇచ్చింది. దీంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. బీఆర్ఎస్ వీడుతానని చెప్పిన గంటలోపే రేఖా నాయక్ అల్లుడిపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. రేఖా నాయక్ అల్లుడు ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌ను బదిలీ చేసింది కేసీఆర్ సర్కార్. ఇప్పటి వరకూ మహబూబాబాద్ జిల్లాకు శరత్ ఎస్పీగా ఉన్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మిగతా 2 లో

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## రేపటితో ముగియనున్న ఫేజ్ 2 వేలం

రంగ సంస్థ ఎం.ఎస్.టి.సి వేలం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ఉదయం 30 ప్లాట్లు, మధ్యాహ్నం 30ప్లాట్లు కలిపి మొత్తం 60 ప్లాట్లకు అప్ సెట్ వ్యాల్యూ రూ.46.50 కోట్లు కాగా, ప్లాట్ల అమ్మకాల ద్వారా వచ్చిన రెవెన్యూ రూ.105.16కోట్లు కావడం గమనార్హం. మొదటిరోజు 58 ప్లాట్ల అమ్మకాల ద్వారా రూ.122.42కోట్ల రెవెన్యూ, రెండో రోజు రూ.131.72కోట్ల రెవెన్యూ, మూడో రోజు రూ.132.974 కోట్ల రెవెన్యూ వచ్చింది. మోకిల హెచ్ఎండీఏ లేఅవుట్ కోకాపేట నియో పోలీస్ లేఅవుట్ దగ్గరలో ఉండడం, ఔటర్ రింగ్ రోడ్డుకు, శంషాబాద్ విమానాశ్రయానికి అందుబాటులో ఉండడం వల్ల ఇక్కడి ప్లాట్ల కొనుగోలు కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. మోకిల ఫేజ్ 2 మొదటి రోజు ఆన్లైన్ వేలంలో గజం అత్యధికంగా లక్ష రూపాయల ధర పలకింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ మోకిలలో ఏర్పాటు చేసిన భారీ వెంచర్ లో 58 ప్లాట్లకు వేలం నిర్వహించారు. అన్ని ప్లాట్లను కొనుగోలు చేసేందుకు వినియోగదారులు పోటీ పడ్డారు. రెండో దశలో 300 ప్లాట్లను హెచ్ఎండీఏ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎం.ఎస్.టి.సి ద్వారా ఐదు రోజులపాటు ఆన్ లైన్ వేలం ప్రక్రియను నిర్వహిస్తున్నది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మోకిలలో రెండో విడతలో చేపట్టిన ప్లాట్ల ఈవేలానికి కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన వచ్చింది. 361 నంబరు ప్లాటు చదరపు గజానికి రూ.లక్ష చొప్పున 375 గజాలకు రూ.3.75 కోట్లు పలకడం విశేషం. రెండు మినహా మిగతా 58 ప్లాట్లు వేలంలో అమ్ముడుపోయాయి. మోకిల భూముల మొదటి ఫేజ్ వేలంలో హెచ్ఎండీఏకు భారీ ఆదాయం లభించింది. చదరపు గజానికి గరిష్ఠ ధర లభించడంతో అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 50 ప్లాట్ల వేలంతో రూ.121.40 కోట్ల ఆదాయం లభించింది. కోకాపేట భూముల వేలంతో రికార్డు స్థాయి ఆదాయం లభించిన విషయం మరుక ముందే మరో లేఔట్ లో హెచ్ఎండీఏకు భారీగా ఆదాయం లభించింది. ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలోని మోకిల లేఅవుట్‌లోని ప్లాట్ల ఈవేలానికి ఊహించిన దాని కంటే అధికంగా స్పందన లభించింది. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వేలంలో మోకిలా ప్లాట్లు చకచకా అమ్ముడయ్యాయి.

## ఎన్టీఆర్‌కు మరో అరుదైన గౌరవం

సాక్షాత్కారమైంది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్టీఆర్ ముఖ చిత్రం ఉన్న వంద రూపాయల నాణేన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు నందమూరి కుటుంబ సభ్యులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్‌తో పరిచయం ఉన్న పలువురు ప్రముఖులు సైతం కార్యక్రమానికి హాజరయ్యారు. షూటింగ్‌లో బిజీగా ఉన్నందున జూనియర్ ఎన్టీఆర్, పాదయాత్రలో ఉన్నందున లోకేష్ హాజరుకాలేదు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ కుమార్తె, ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ ఎన్‌టీఆర్ విశేష సేవలందించారని అన్నారు. పీలోని రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ఆయన ప్రభావం చూపించారని వెల్లడించారు."సినీ రంగంతో పాటు రాజకీయ రంగంలోనూ ఎన్‌టీఆర్ విశేష సేవలందించారు. ఏపీలోని రాజకీయాలనే కాకుండా దేశ రాజకీయాలపైనా ఆయన ప్రభావం చూపించారు. రాముడు, కృష్ణుడు, శివుడు, దుర్యోధనుడు..ఇలా అన్ని పాత్రల్లోనూ నటించి వైవిధ్యాన్ని చూపించారు. సినిమా సమాజాన్ని ఎలా ప్రభావితం చూపుతుందో నిరూపించారు" రాముడిగానే కాకుండా రావణుడిగా, దుర్యోధనుడిగానూ ఎన్‌టీఆర్ అందరినీ మెప్పించారని కొనియాడారు పురంధేశ్వరి. ఆయన తరతరాలకూ హీరో అని అన్నారు. "ఎన్‌టీఆర్ కేవలం కొంత మందికే హీరో కాదని, తరతరాలకు హీరో. శతజయంతి సందర్భంగా ఇలా స్మరించుకోడం గొప్ప విషయం. ఇప్పటికీ సోషల్ మీడియాలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన స్మారకంగా రూ.100 నాణెం విడుదల చేయడం చాలా ఉద్వేగమైన క్షణం".

**పురంధేశ్వరి, ఏపీ బీజేపీ ప్రెసిడెంట్, ఎన్‌టీఆర్ కూతురు**

రూ.100 నాణెం విడుదల చేసిన తరవాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్‌టీఆర్ సేవల్ని ప్రశంసించారు. ఆయన పేరిట ఇలా ఓ నాణెం విడుదల చేయాలన్న ఆలోచన చాలా గొప్పదని అన్నారు. "ఎన్‌టీఆర్ పేరిట రూ.100 నాణెం విడుదల చేయాలన్న కేంద్ర ఆర్థిక శాఖ ప్రతిపాదించడం గొప్ప విషయం. పురంధేశ్వరి ఈ ప్రక్రియలో ముందు నుంచి అన్నీ దగ్గరుండి చూసుకున్నారు. తెలుగు సినిమా ద్వారా దేశ సంస్కృతిని చాటి చెప్పారు. రామాయణ, మహాభారతాలకు ఆయన నటనతో జీవం పోశారు. రాముడు, కృష్ణుడి చరిత్రని అందరికీ చాటి చెప్పారు. ఆయననే రాముడు అనుకునే స్థాయిలో నటించారు".

**ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి**

కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించిన ఎన్టీఆర్.. స్వయంకృషితో సినీ రాజకీయ రంగాల్లోకి వచ్చి.. తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. సినిమా ఇండస్ట్రీలో అత్యున్నత స్థానాన్ని చేరుకుని..ఆ తరువాత తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు.ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని విడుదల చేసింది. రూ.100 నాణెం 44 మిమీ వ్యాసం కలిగి ఉంది. 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్‌తో రూపొందించబడింది. దీన్ని ఏదైనా బ్యాంకులో లేదా రిజర్వ్ బ్యాంక్ కౌంటర్లో కొనుగోలు చేయవచ్చు. ఒక్కో నాణెం ధర రూ. 4,160 ఉంటుంది. నాణెంతో పాటు, తెలుగు ప్రైడ్‌గా పేరొందిన ఎన్టీఆర్ చరిత్రాత్మక జీవిత ప్రయాణాన్ని వివరించే నాలుగు పేజీల పుస్తకాన్ని కూడా కొనుగోలుదారులకు అందించనున్నారు.నాణేనికి ఒకవైపు మూడు సింహాలు, అశోకచక్రం ఉండగా, మరో వైపు హిందీలో హిందీలో 'నందమూరి తారక రామారావు శతజయంతి' అని చెక్కబడిన ఎన్టీఆర్ చిత్రం ఉంది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను సూచించేందుకు నాణెం 19232023 సంవత్సరాలతో గుర్తించబడింది.ఈ నాణాన్ని హైదరాబాదులోని మింట్ కాంపౌండ్‌లోనే ముద్రించబడటం విశేషం. 100 రూపాయల నాణెం మీద ముద్రించిన ఎన్టీఆర్ బొమ్మలను ఆయన కుటుంబ సభ్యులకే స్వయంగా సెలెక్ట్ చేసుకునే అవకాశం కల్పించారు. NTR రూపంతో నాణెం ముద్రించడం పట్ల నందమూరి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణేన్ని ముద్రించింది. . ఈ నాణేనికి ఓ వైపు మూడు సింహాలతో పాటు అశోక చక్రం ఉండగా మరోవైపు ఎన్టీఆర్ చిత్రం, ఆ చిత్రం కింద నందమూరి తారక రామారావు శతజయంతి అని హిందీ భాషలో ముద్రించారు. ఆయన శతజయంతి ఈ ఏడాదితో ముగిసింది. కనుక 1923 2023 అని ముద్రితమై ఉంటుంది.

**కార్యక్రమానికి తారక్ దూరం**

నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా కేంద్రం 100 రూపాయల స్మారక నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నాణాన్ని విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోపాటుగా నందమూరి కుటుంబ సభ్యులు, ఎన్టీఆర్ సన్నిహితులు, దాదాపు 200 మంది అతిథులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ రెండో భార్య లక్ష్మీపార్వతికి ఆహ్వానం అందలేదని సమాచారం. ఇప్పటికే రాష్ట్రపతి భవన్‌కు చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎన్టీఆర్ కూతురు పురందేశ్వరితో పాటుగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు సినీ రాజకీయ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావించిన జూనియర్ ఎన్టీఆర్ హాజరు కాలేదు.ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమానికి జూనియర్ ఎన్టీఆర్‌ను ఆహ్వానించారు కానీ, హాజరు కాలేదు. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ పాల్గొన్నారు. అంతకుముందు విజయవాడలో నిర్వహించిన ఇదే తరహా కార్యక్రమంలో తారక్‌ను ఆహ్వానించకపోవడంపై అభిమానులు ఆందోళన చేశారు. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న కార్యక్రమంలో దేవర షూటింగ్ కారణంగానే హాజరు కాలేదని చెప్తున్నారు. 2009 ఎన్నికల్లో జూనియర్ ఎన్టీఆర్ టీడీపీ కోసం ప్రచారం చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తారక్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గింది. ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో పొత్తు ద్వారా తిరిగి అధికారంలోకి రావాలని టీడీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో లోకేష్ పాదయాత్ర చంద్రబాబు సభల్లోను తారక్ అభిమానులు ప్లెక్సీలు, జెండాలు ప్రదర్శిస్తున్నారు. ఫ్యూచర్ సీఎం అంటూ నినాదాలు చేస్తున్నారు. ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణ కార్యక్రమానికి తారక్ హాజరు కాకపోవటం వెనుక సినిమా షూటింగ్ మాత్రమే కారణమా, లేక కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాలే అసలు కారణమా అనే చర్చ ఇప్పుడు సినీ, పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. తాతపై ఎంతో అభిమానం ఉన్న తారక్.. శతజయంతి సందర్భంగా నిర్వహించిన, నిర్వహిస్తున్న కార్యక్రమాలకు దూరంగా ఉండడం చాలా మందికి నచ్చడం లేదు.

# కొత్త మలుపు తిరిగిన ఢిల్లీ లిక్కర్ స్కాం
# ఈడీ అధికారిపై సీబీఐ కేసు

**జయభేరి, హైదరాబాద్ :**



సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కొత్త మలుపు తిరిగింది. ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీపై సీబీఐ కేసు నమోదైంది. నిందితుల జాబితాలోకి ఇప్పుడు ఓ ఈడీ అధికారి కూడా చేరడం ఆసక్తి కలిగిస్తోంది. ఈడీ ఫిర్యాదు నేపథ్యంలో క్లారిడ్జస్ హోటల్స్ గ్రూప్ ఎండీ విక్రమాదిత్య, ఎయిరిండియా ఉద్యోగి దీపక్ సాంగ్వాన్ పైనా కేసు నమోదైంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మనీశ్ సిసోడియా తదితరులపై మనీలాండరింగ్ అంశాలపై ఈడీ దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పవన్ ఖత్రీ, ఈడీలో క్లర్కుగా పనిచేస్తున్న నితీశ్ కోహార్ రూ.5 కోట్ల ముడుపులు స్వీకరించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు అమన్ దీప్ సింగ్ ధాల్ కు 'సాయం' చేసేందుకు గాను ఈ ముడుపులు అందినట్టు తెలుస్తోంది. దీపక్ సాంగ్వాన్, ప్రవీణ్ వత్స్ అనే వ్యక్తులు ఈ వ్యవహారంలో మధ్యవర్తులుగా వ్యవహరించారని దర్యాప్తు సంస్థ పేర్కొంది. ఈడీ అధికారి పవన్ ఖత్రీ ద్వారా సాయం చేస్తామంటూ వీరు అమన్ దీప్ సింగ్ నుంచి రూ.5 కోట్లు తీసుకున్నారు.

అయితే, అమన్ దీప్ సింగ్ ను మార్చిలో అరెస్ట్ చేయడంతో తమ డబ్బును తిరిగి ఇచ్చేయాలంటూ అమన్ దీప్ తండ్రి డిమాండ్ చేశారు. దాంతో ఈడీ అధికారి ఖత్రీ సమక్షంలో కోటి రూపాయలను వత్స్ తిరిగిచ్చేశాడు. మిగతా మొత్తంలో ఈడీ అధికారుల ఖర్చులు మినహాయించి సమానంగా పంచుకోవాలని ప్రణాళిక వేశారు. తనపై ఆరోపణలు రాగానే అమన్ దీప్.. విక్రమాదిత్యను సాయం కోరాడని, విక్రమాదిత్య... ప్రవీణ్ వత్స్ ను ఆశ్రయించాడని ఈడీ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఫిర్యాదు నేపథ్యంలో సీబీఐ ఖత్రీ, సాంగ్వాన్, వత్స్, విక్రమాదిత్య సింగ్, అమన్ దీప్ సింగ్ ధాల్, బీపీ సింగ్ అనే వ్యక్తులపై అవినీతి కేసు నమోదు చేసింది.

# దేశ రాజధాని తో సహా పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాలు

**జయభేరి, న్యూ డిల్లీ ఆగష్టు 28 :**



వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ విజృంభిస్తున్నది. దేశ రాజధాని ఢిల్లీ, ఏపీతో సహా పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాలు నమోదవుతున్నాయి. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి. ప్రధానంగా ఈడిస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ సోకిన సమయంలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, దద్దుర్లు, ఫ్లూ వంటి లక్షణాలుంటాయి. తీవ్రమైన సందర్భాల్లో.. డెంగ్యూ హెమరేజిక్ జ్వరానికి దారితీస్తుంది. ఇది ప్రాణాంతక పరిస్థితని తలెత్తుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు ముందస్తుగా చర్యలు తీసుకోవడం కీలకం. అయితే, డెంగ్యూ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు చిట్కాలు పాటిస్తే తమను తాము కాపాడుకున్న వారమవుతాం..

**దోమలు వృద్ధికాకుండా చూసుకోండి..**

డెంగ్యూ నుంచి మిమ్మల్ని మీరు నిరోధించుకోవడానికి కీలకమైంది. దోమల వృద్ధి చేయకుండా చూసుకోవాలి. దోమలు నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. పూల కుండీలు, కుండీలు, బకెట్‌లు వంటి వాటిలో నీటిని నిల్వకాకుండా చూసుకోవాలి. అలాగే దోమల బెడదను తగ్గించకునేందుకు ఇంటి పరిసరాల్లో ఎలాంటి నీటి నిల్వకుండా చేసుకోవాలి.

**మస్కిటో రిపెల్లెంట్స్ ఉపయోగించాలి..**

దోమలను కుట్టకుండా దోమల వికర్షకాలను వినియోగించాలి. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లిన సమయంలో వికర్షకాలను ఉపయోగించాలి. మస్కిటో రిపెల్లెంట్స్ దోమల బారి నుంచి మిమ్మల్ని సంరక్షిస్తాయి. కలబంద సహజ పదార్థాలతో తయారు చేసిన మస్కిటో రిపెల్లెంట్స్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా వాటిని ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంది. ఈ స్వచ్ఛమైన సిట్రోనెల్లా, యూకలిప్టస్ ఆయిల్ నాలుగైదు చుక్కలు దుస్తులపై వేసినా దోమల బారి నుంచి కాపాడుతుంది.

**శరీరాన్ని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలి..**

బయటికి వెళ్లినప్పుడల్లా పొడవాటి చేతులను కప్పి ఉంచేలా చొక్కాలు, పొడవాటి ప్యాంటు, సాక్స్, షూలను ధరించాలి. ముఖ్యంగా దోమలున్న ప్రాంతాలకు వెళ్లే ప్రాంతాలకు వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలి. దుస్తులు లేత రంగులో ఉన్నవి ధరించడం మేలు. అవి దోమల కాటును తగ్గిస్తాయి. దోమలు ముదురు రంగు దుస్తులు దోమలను బాగా ఆకర్షిస్తాయి. కాబట్టి లేత రంగు దుస్తులు ధరించాలి.

**దోమతెరలను వాడాలి..**

ఇంట్లోకి దోమలు రాకుండా విండో స్క్రీన్‌లను ఇన్‌స్టాల్ చేయాలి. తలుపులు, కిటికీల ద్వారా ఇంట్లోకి రాకుండా డోర్‌నెట్‌లు వాడాలి. నిద్రపోయే సమయంలో బెడ్ నెట్‌లను వాడుకోవాలి. డెంగ్యూ వ్యాప్తి చెందుతున్న ప్రాంతంలో నివసిస్తుంటే.. డెంగ్యూ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి బెడ్ నెట్‌లను ఉపయోగించాలి. దాంతో డెంగ్యూ బారినపడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి..**

దోమలు వ్యాప్తిచెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి చుట్టుపక్కల ఏవైనా మొక్కలు ఉంటే.. వాటిని పొదలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. మొక్కల పొదలను క్రమం తప్పకుండా కత్తిరించడం చాలా అవసరం.. లేకుంటే దోమలు మొక్కలను కొమ్మలను ఆశ్రయిస్తాయి. అదే సమయంలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ సరిగ్గా పారవేయాలి. వ్యర్థాలు పేరుకుపోకుండా చూసుకోవాలి. ఎందుకంటే దోమల సంతానోత్పత్తికి చెత్త కేరాఫ్ అడ్రస్‌గా ఉంటుంది.

**ఆ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలి..**

డెంగ్యూ నివారణకు ఉద్దేశించిన కమ్యూనిటీ కార్యక్రమాల్లో పాల్గొనాలి. స్థానికంగా నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలి. దోమల పెరుగుదల, నివారణపై ఇతరులకు అవగాహన కల్పించాలి. పొరుగువారు, స్థానిక అధికారులతో సహకరించడం మీ ప్రాంతాల్లో దోమల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది.

**ఆరోగ్య సలహాలను పాటించాలి**

మీ ప్రాంతంలో డెంగ్యూ వ్యాప్తి గురించి అప్‌డేట్స్ తప్పనిసరిగా తెలుసుకోవాలి. స్థానిక ఆరోగ్య అధికారులు జారీ చేసే ఏవైనా ఆరోగ్య సలహాలను పాటించాలి. డెంగ్యూ లక్షణాలను మీకు కనిపిస్తే.. వెంటనే వైద్య సహాయం తీసుకోండి. ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్సతో తీవ్రమైన డెంగ్యూ సమస్యల నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుంది.

# సార్ కోసం.. పంచాయితీల్లో ఏకగ్రీవ తీర్మానాలు

**జయభేరి, నిజామాబాద్, ఆగస్టు 28 :**



తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన సమయంలో సీఎం కేసీఆర్ తాను గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్కడ రాజకీయ వేడి రాజుకుంది. బీఆర్ఎస్‌ను బలపరిచేందుకు ఆ పార్టీ నేతలు రంగంలోకి దిగారు. కేసీఆర్ గెలుపు చారిత్రాత్మకంగా ఉండేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగా ఏకంగా పంచాయతీలకు పంచాయతీలే ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ సీఎం కేసీఆర్‌కే వేస్తామని కామారెడ్డి జిల్లాలో 9 పంచాయతీల్లో నేతలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు చోట్ల నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం గజ్వేల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా.. రాబోయే ఎన్నికల్లో గజ్వేల్ తోపాటు.. కామారెడ్డి నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తమ పంచాయతీ పరిధిలోని ప్రజలు మొత్తం కేసీఆర్‌కు ఓటు వేస్తామని మాచారెడ్డి మండలంలోని 8, పాల్వంచ మండలంలో ఓ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశాయి. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు, జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట, అంకిరెడ్డిపల్లి తండా, వెనుకతండా, నడిమితండా, నెమ్లిగుట్ట తండా, బొడిగుట్ట తండా, మైసమ్మ చెరువు తండా, రాజ్‌ఖాన్‌పేట, పాల్వంచ మండలంలోని మంథని దేవునిపల్లి పంచాయతీ కేసీఆర్‌కు ఏకగ్రీవంగా ఓటు వేసేలా తీర్మానాలు చేశాయి. ఇందులో భాగంగా ఆయా పంచాయతీల్లో ర్యాలీలు నిర్వహించి కేసీఆర్ ఫొటోకు క్షీరాభిషేకాలు చేశారు. తరువాత పంచాయతీ లెటర్‌హెడ్‌పై సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు రాసి సర్పంచులు, ఉప సర్పంచులు సంతకాలు చేశారు. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు, జెడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి మాట్లాడుతూ.. దేశానికే ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కామారెడ్డి అభివృద్ధికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. రింగురోడ్డు నిర్మాణంతో కామారెడ్డి అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇటీవల కామారెడ్డికి రింగ్ రోడ్డు నిర్మిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కార్యక్రమంలో బీఆర్ఎస్ లీడర్లు పాల్గొన్నారు. కాగా, సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్‌లో కూడా బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తామని అక్కడి గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

9 పంచాయతీల్లో కేసీఆర్‌కు ఓటు వేస్తామని బీఆర్ఎస్ నేతలు తీర్మాణం చేయడంపై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన పార్టీలతో వారు ముందుకెళ్తారన్నారు. బీఆర్ఎస్ చేసిన తీర్మానాలకు ఎటువంటి విలువ లేదన్నారు. గ్రామం మొత్తం బీఆర్ఎస్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇస్తోందని తీర్మానించడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేస్తూ, భూములను అమ్మకుంటున్న బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఓడిపోతారనే భయంతోనే కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీచేస్తున్నారని విమర్శించారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ గ్రూప్4

జారీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(APPSC) గ్రూప్స్ పరీక్షలను నిర్వహించనుంది. 597 పోస్టులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లు ఏపీపీఎస్సీ సభ్యుడు పరిగె సుధీర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కాగా, గ్రూప్ 1 కేటగిరీలో డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీ కేటగిరిII, అసిస్టెంట్ కమిషనర్(ఎస్టీ), అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పోస్టులతో సహా పలు ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఇక, గ్రూప్ 2 కేటగిరీలో డిప్యూటీ తహసీల్దార్లు(గ్రేడ్I), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్III, సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్ IIతోపాటు మరికొన్ని ఉద్యోగాల భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీకి అనుమతి మంజూరు చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో త్వరలోనే కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏయే విభాగాల్లో ఏయే పోస్టులను భర్తీ చేయనుందో వెల్లడించారు.

## బీఆర్ఎస్‌ను వీడుతానన్న రేఖా నాయక్

ఎస్పీ కూడా కంగుతిన్నారట. ఇంత సడన్‌గా చేయాల్సిన అవసరమేంటి..? ఎవరి మీదో కోపం ఉంటే.. తనపై చూపడమేంటి..? తన సన్నిహితులతో చెప్పుకుని బాధపడ్డారట. అత్త మీద కోపం.... తీర్చుకున్నట్లు అదేదో సామెత ఉంది కదా.. కేసీఆర్ వ్యవహారం అలాగే ఉందన్న మాట. అల్లుడిపై బదిలీ వేటుతో ఎమ్మెల్యే రేఖా నాయక్.. ఆమె వర్గీయులు సర్కార్‌పై తీవ్ర ఆగ్రహంతో రగలిపోతున్నారు. ప్రభుత్వం.. తనపై, తన కుటుంబంపై కక్ష సాధింపులకు పాల్పడుతోందని రేఖానాయక్ ఆవేదన చెందుతున్నారు. 'అత్త మీద కోపం అల్లుడిపై చూపిస్తున్నార'ని రేఖానాయక్ వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన రేఖా.. లాబీయింగ్ చేయకపోవడం వల్లే తనకు టికెట్ దక్కలేదని చెప్పుకొచ్చారు. ప్రజలకు సేవ చేయాలంటే ఏదో ఒక గొడుగు కిందకు వెళ్లకతప్పదన్నారు. ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి అసలు ఎస్టీనే కాదని.. పార్టీలో లాబీయింగ్ నడుస్తోందన్నారు. అసలు కన్వెర్టెడ్ క్రిస్టియన్ జాన్సన్‌కి ఎస్టీ కోటాలో సీటు ఎలా ఇస్తారని అధిష్టానాన్ని రేఖానాయక్ ప్రశ్నించారు. ఖానాపూర్‌లో తన సత్తా ఏంటో బీఆర్ఎస్‌కు చూపిస్తానంటూ ఒకింత సవాల్ చేశారామె. ఈ ఎన్నికల్లో తాను గెలిస్తే.. మంత్రి పదవి డిమాండ్ చేస్తాననే ఉద్దేశంతో టికెట్ ఇవ్వలేదని రేఖా నాయక్ చెప్పుకొచ్చారు. ఏదేమైనా సరే ఈ ఎన్నికల్లో ఖానాపూర్ నుంచి బరిలోకి దిగుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రేఖా నాయక్‌తో మొదలైన కేసీఆర్ రివెంజ్ పాలిటిక్స్ ముమ్ముందు ఇంకా ఎవరిపైన ఉంటాయో.. ఎక్కడ ఆగుతాయో వేచి చూడాల్సిందే మరి.

# పీర్జాదిగూడలో దోమల నివారణకు 10 రోజుల ఆక్షన్ ప్లాన్

**జయభేరి, మేడిపల్లి :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో దోమల నియంత్రణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్లు సానిటేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజల అభ్యర్ధన మేరకు రెండవ దఫా నగర పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి 26 వార్డులో ప్రతి రోజు 100 ఇండ్లకు చొప్పున 10 రోజుల్లో నగరంలోని అన్ని గృహలకు డోర్ టూ డోర్ దోమలు మందులు పిచికారి చేయాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల లో బ్లీచింగ్ పౌడర్, నువన్ స్ప్రే మరియు చెరువుల్లో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి, వీధుల్లో స్ప్రేయింగ్ మిషన్లతో పిచికారీ చేసి దోమలవృద్ధికై నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. అంటు రోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నామని డెంగ్యూ, మలేరియా వ్యాధులకు దోమలే కారణ మని, వీటి వృద్ధిని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.మురుగుకాల్వలు, నాలాల్లో సానిటేషన్ సిబ్బంది పూడికతీత తొలగించాలన్నారు.





మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట వారి ఐకాన్ (Syngenta ICON) క్రిమి సంహారక మందు వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఈ మందు ద్వారా ఇంట్లోకి దోమలు రాకుండా నివారించ వచ్చని, మందు పిచికారి చేసిన ప్రదేశాలలో నీటితో కడగటం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు నీటి పాత్రలు, చెట్ల ఆకులు, కిటికీల సన్‌షేడ్‌లు, టైర్లు, ఇతర డంప్ చేయబడిన కంటైనర్లు & మెటీరియల్స్, స్తబ్దుగా ఉన్న డ్రైన్ పాయింట్లు, కూలర్లులలో నిల్వ ఉన్న నీళ్లు,తడి ప్రాంతాలు కొబ్బరి చిప్పలు, టైర్లు మరియు ఇతర డంప్ లలో నీరు తీసివేయడంతో పాటు నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో RO శ్రీనివాస్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు మట్టి తో నింపి మరమ్మతులు



**జయభేరి, ఘట్ కేసర్ :**
ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 3వ వార్డులో 8లక్షల నిధులతో UGD పనులను పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ కమిషనర్ MD సాబేర్ అలీ, స్థానిక వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి. ఈ సంధర్భంగా చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా 3వ వార్డులో ఉన్న ప్రధాన సమస్య డ్రైనేజీ నీరు రోడ్డుపైకి ప్రవహించడంతో వార్డు ప్రజలకు, అదేవిధంగా ఎక్కువగా వర్షం కురవడంతో ప్రక్కనే ఉన్న ఇండ్లలోకి కలవడం వల్ల ప్రజలకి చాలా ఇబ్బందులు ఎదురవ్వడంతో 8లక్షల నిధులతో డ్రైనేజీ పైప్లైన్ గతంలో శంకుస్థాపన చేయడం, పైప్లైన్ పనులు పూర్తి కావొస్తున్నా సందర్భంగా మరొకసారి పనులను పర్యవేక్షించి చిన్న చిన్న ఉన్నచో మరమ్మతులు చేసి గుంతలు ఏర్పడిన దగ్గర మట్టి వేపించి మరమ్మతులు చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాయులు మెడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్ రమేష్, మాజీ వార్డు సభ్యుడు దుసారి బాలరాజు గౌడ్, కరణ్ జోకర్, బస్వరాజ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య కార్డులు



**జయభేరి, కాప్రా :**
ఉప్పల్ శాసనసభ బారాస అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా నేడు ECIL X రోడ్ వద్ద ఆటో స్టాండ్ వద్ద ప్రారంభించారు. ప్రతి సంవత్సరానికి కుటుంబం మొత్తానికి ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం. 1800జబ్బులకు పైగా ఐదు లక్షల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం. ప్రతి కుటుంబానికి ప్రతి కుటుంబ సభ్యులకి వేరువేరు కార్డులు ఇవ్వడం జరుగుతుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులు ఆరోగ్య మిత్రులు ఇంటింటికి తిరిగి ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు బండారి లక్ష్మన్న సేవలను వినియోగించుకోవాలని, అలాగే ఇదే కార్యక్రమంలో కొత్త ఓటరు నమోదు ఉచితంగా చేయబడునని 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 51వేల మందికి అపాయింట్ మెంట్ లెటర్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 :**
భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీని వల్ల యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని సోమవారం మోదీ రోజ్‌గార్ మేళాలో ఉపాధి పొందిన వారికి నియామక పత్రాలు ఇచ్చిన సందర్భంగా మాట్లాడుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన 51వేలకు పైగా అపాయింట్‌మెంట్ లెటర్స్ యువతకు పంపిణీ చేశారు. వీరిలో ఎక్కువ మంది భద్రతా దళాలకు చెందిన వారు ఉన్నారు. రోజ్‌గార్ మేళా ద్వారా నియమితులైన వారికి మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు అందించారు. వీరిని మోదీ అమృత్ రక్షకులుగా పేర్కొన్నారు. మన దేశ యువతకు కొత్త మార్గాలను అందజేయడం కోసం పారామిలిటరీ బలగాల నియామక ప్రక్రియలో అనేక మార్పులు చేశామని, ఈ దశాబ్దంలో భారతదేశం ప్రపంచంలో మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల లో ఒకటిగా మారుతుందని అన్నారు. నేను హామీ ఇస్తే, నేను పూర్తి బాధ్యత వహిస్తానని మోదీ ఈ సందర్భంగా స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఆటో మొబైల్, ఫార్మా, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు శర వేగంగా అభి



వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ రంగాల్లో యువతకు అధికంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2030 నాటికి కేవలం పర్యాటక రంగం మాత్రమే ఆర్థిక వ్యవస్థకు రూ.20 లక్షల కోట్లు కంట్రిబ్యూట్ చేస్తుందని వెల్లడించారు. 13 నుంచి 14 కోట్ల దాకా కొత్త ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు.ఆహారం నుంచి ఫార్మాస్యూటికల్స్ వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్‌ల వరకు అన్ని రంగాలు వృద్ధి చెందితేనే భారత ఆర్థక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రూ.4 లక్షల కోట్ల విలువైన ఫార్మా రంగం 2030 నాటికి రూ.10 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన ఫార్మా పరిశ్రమను ఉదాహరణగా చూపించి వెల్లడించారు. దీని ప్రకారం, దశాబ్ద కాలంలో ఫార్మా పరిశ్రమకు యువత అవసరం ఎంతో ఉందని, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఆటోమొబైల్ రంగం కూడా వేగంగా వృద్ధి చెందుతుందని దానిని కూడా ముందుకు తీసుకెళ్లేందుకు యువ శక్తి అవసరం చాలా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ రంగంలోనూ అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌ను ఉదాహరణగా చూపిస్తూ, రాష్ట్రంలో సుపరిపాలన కారణంగా చట్టబద్ధమైన పాలనను స్థాపించడానికి దారితీసిందని, ఇది చాలా పెట్టుబడులను తీసుకువచ్చిందని మోదీ వెల్లడించారు. రాష్ట్రంలో భద్రతాయుతమైన వాతావరణం ఉంటేనే చట్టబద్ధమైన పాలనను అమలు చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం సాధ్యమవుతుందని అన్నారు. ఇది ప్రజల్లో విశ్వాసాన్ని నింపుతుందని, పెట్టుబడులను కూడా తీసుకువస్తుందని అన్నారు. నేరాల రేటు పెరుగుతున్న రాష్ట్రాల్లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని మోదీ స్పష్టంచేశారు. అనంతరం మోదీ జన్‌ధన్ యోజన గురించి ప్రస్తావించారు. తొమ్మిదేళ్ల క్రితం ఈ రోజున జన్‌ధన్ యోజన ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకం ఆర్థిక ప్రయోజనాలతో పాటు ఉద్యోగ కల్పనలో కీలక పాత్రం పోషించిందని ప్రధాన మంత్రి వెల్లడించారు.

# రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తా



**జయభేరి, ఘట్ కేసర్ :**
ఘట్కేసర్ మున్సిపాలిటీ R&B 10లక్షల నిధులతో పరిధి 3వ వార్డు నూతనంగా వేస్తున్న CC రోడ్డు పనులు, పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కమిషనర్ MD సాబేర్ అలీ, స్థానిక వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి. ఈ సంధర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మాల్లారెడ్డి, సహకారంతో ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని పలు వార్డులకు CC, BT రోడ్ల కొరకు ప్రత్యేక నిధులను మంజూరు కావడం, 3వ వార్డులో CC రోడ్డు వేసుకోవడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మంచి నీటి సమస్య ఎవరికి ఉండకుదని కృషి చేస్తానని తెలుపుతూ, ఈ సందర్భంగా మంత్రి కి వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంకా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాయులు మెడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ జంపాల రమేష్ రమేష్, మాజీ వార్డు సభ్యుడు దుసారి బాలరాజు గౌడ్, కరణ్ జోకర్, బస్వరాజ్, R&B అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, కాప్రా :**
కాప్రా డివిజన్ సాయి బాబా నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం శంకుస్థాపన, నూతన గడప పెట్టే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహం తో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో BLR చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, దామోదర్ గౌడ్, వినోద్, బంక వెంకటేశ్, రాము, భాస్కర్ యాదవ్, పాండు గౌడ్, రాములు యాదవ్, సత్యనారాయణ, మల్లేశ్, దుర్గేశ్ యాదవ్, నగేష్, వెంకటయ్య, మైసయ్య, శ్రీకాంత్, కొండల్, ఇంద్రయ్యా, సికిందర్, సుజాత, ఇందిరా గౌడ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కొత్త వేరియంట్లతో ముంచుకొస్తున్న ప్రమాదం

**న్యూ డిల్లీ ఆగస్టు 28**
ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొవిడ్ కొత్త వేరియంట్లతో ప్రమాదం ముంచుకొస్తున్నది. 55పైగా దేశాల్లో ఎరిస్ కొవిడ్ కేసులు నమోదైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఈ వైరస్‌ను 'వేరియంట్ అండర్ మానిటరింగ్'గా వర్గీకరించింది. కొత్త రూపాంతరాల్లో అదనపు ఉత్పరివర్తనాలు కనిపిస్తున్నాయని, అవి ఇన్ఫెక్షన్‌ను పెంచుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. టీకా తీసుకొని, గతంలో కొవిడ్ బారినపడి కోలుకున్న వారికి సైతం ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వేగంగా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ప్రభావం ఎంత మేరకు ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మిగిలింది. కొత్త వేరియంట్లు బీఏ.2.86, ఈజీ.5.1 వేరియంట్లతో భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ గతంలోనూ భారత్‌లో కనిపించింది. అయితే, దీంతో కేసుల పెరుగుదల, తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం లేదని నిపుణులు చెబుతున్నారు. కరోనా కొత్త వేరియంట్ బీఏ.2.86 ఒమిక్రాన్0[ వేరియంట్ నుంచి పుట్టుకువచ్చిన రూపాంతరం కావచ్చని పేర్కొంటు. ఇజ్రాయెల్, డెన్మార్క్, యూకే, యూఎస్‌లలో ఈ వేరియంట్ కారణంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈజీ.5.1 ఏరిస్ వేరియంట్ కేసులు ఇప్పటి వరకు 55 కంటే ఎక్కువ దేశాల్లో రికార్డయ్యాయి. ఈ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ వేగంగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ పరంగా మరింత తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ దీని కారణంగా వ్యాధితీవ్రతలో గణనీయమైన తేడా కనిపించలేదని.. ఈ రెండు వేరియంట్లతో ఆందోళనపడాల్సిన పని లేదని చెబుతున్నారు. భారత్‌లో కరోనా పూర్తిగా ప్రస్తుతం చాలా నియంత్రణలో ఉన్నది. గత 24 గంటల్లో దాదాపు 60 మందికి వైరస్ సోకింది. భారతదేశంలో BA.2.86 వేరియంట్ ప్రమాదం ఎక్కువగా లేదు. ఒమిక్రాన్ సుమారు 20నెలలుగా ఉండగా.. ఇన్ఫెక్షన్ విషయంలో



గణనీయంగా మార్పులేదు. ఈ పరిస్థితుల్లో కొత్త వేరియంట్లు ఏదైనా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశాలు చాలా తక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో పెద్ద సంఖ్యలో జనం ఒమిక్రాన్ బారినపడ్డారు. కాబట్టి కొత్త వేరియంట్ల నుంచి వ్యాధి తీవ్రత ప్రమాదం పెంచే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త వేరియంట్‌ల బెదిరింపుల దృష్ట్యా, దాన్ని లక్ష్యంగా చేసుకుని కొత్త వ్యాక్సిన్‌లను తయారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (CDC) నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సెప్టెంబర్ చివరి నాటికి కొత్త వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. చాలా మందికి చివరి కొవిడ్ డోసు వేసి ఆరు నుంచి 8 నెలలు కావొస్తుండగా..దాంతో రోగనిరోధకశక్తి బలహీనంగా ఉండవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఆగస్టు నుంచి కొవిడ్ మళ్లీ ఆందోళన కలిగిస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కేసుల పెరుగుల చాలా తక్కువ (10శాతం) మాత్రమే ఉందని, ఈ క్రమంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. కొవిడ్ బాధితులు చాలా మంది సులభంగా కోలుకుంటున్నారని, ఎవరికీ ఆక్సిజన్, వెంటిలెటర్ అవసరం లేదన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా కొవిడ్‌కు వ్యతిరేకంగా నివారణ చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంటున్నారు. అయితే, పెరుగుతున్న ఇన్ఫెక్షన్ కొత్త వేరియంట్లు తయారయ్యేందుకు దారితీయవచ్చని పేర్కొంటున్నారు.



# మహబూబాబాద్ ఎస్పీగా చంద్రమోహన్

**జయభేరి, మహబూబాబాద్ :**
మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్ ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ కి బదిలీ చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన చంద్రమోహన్ 2012 గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డిఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్ లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు...!!



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జయభేరి, కాప్రా :**
మీర్ పేట్, HB కాలనీ డివిజన్ NTR నగర్ కి చెందిన నడపి ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకుడు జంపాల్ రెడ్డి 10,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మధు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.




**జయభేరి, కాప్రా :**
ఏఎస్ రావు నగర్ డివిజన్, జమ్మిగడ్డ కి చెందిన మైసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి లితున్ కుమార్ 10,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగ మనోహర్, అజిత్ బాబు, నాయుడు, భాస్కర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్

**జయభేరి, రాజేంద్రనగర్ :**
కూరలో అయినా అల్లం వెల్లుల్లి తప్పనిసరిగా వేస్తుంటాం. ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకున్న ఓ ముఠా మనుషుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. తాజాగా మరోసారి హైదరాబాద్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ బయటపడింది. రాజేంద్రనగర్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా తయారుచేస్తున్న కల్తీ అల్లం పేస్టు తయారీ గుట్టును రట్టు చేశారు పోలీసులు. ఉప్పరపల్లిలో ఒక మారుమూల ప్రదేశంలో అల్లం వెల్లుల్లి పేస్ట్ గోడౌను ఏర్పాటు చేశారు. ఉప్పరపల్లిలో దిల్దార్ అనే వ్యక్తి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తూ పెద్ద ఎత్తున మార్కెట్లో విక్రయిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న SOT పోలీసులు పక్కా సమాచారంతో దాడులు చేశారు. ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి అల్లం పేస్టును తయారు చేస్తున్నట్టు గుర్తించారు. కెమికల్స్‌తో పాటు యాసిడ్, కుళ్లిపోయిన పేస్టును ప్యాకింగ్ చేసి ఎక్స్‌పైరీ డేట్ మార్చి అమ్ముతున్నట్టు దాడుల్లో బయటపడింది. ఈ దాడుల్లో 4 టన్నుల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును సీజ్ చేశారు పోలీసులు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేస్తున్నారు దుర్మార్గులు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



## ఏపీకి శాపంలా ఇసుకదందా నరేంద్ర వర్మ

**జయభేరి, బాపట్ల :**

బాపట్ల పట్టణంలోని కొత్తపాలెం గ్రామంలో కో ఆపరేటివ్ సొసైటీ భూముల్లో ఇసుక అక్రమ దందా జరుగుతున్న ప్రాంతాన్ని బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ సందర్శించి అక్కడ జరుగుతున్న ఇసుక దందా గురుంచి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక దందాలతో ఆ పార్టీ నాయకులు కోట్లు గడిస్తూ ప్రకృతిని సర్వనాశనం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి పేద రైతులు కూరగాయలు, ఆకుకూరలు పండించుకొంటారు అని కో ఆపేరటివ్ సొసైటీ భూములు ఇవ్వడం జరిగింది. కానీ బాపట్ల వైసీపీ నాయకులు రైతుల వద్ద నుండి అక్రమంగా భూములు లాక్కుని ఇసుక వ్యాపారం చేయడం దారుణం. ప్రకృతి వనరులు దోపిడీ జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు డబ్బు మత్తులో జోగుతూ అధికార పార్టీకి ఊడిగం చేస్తున్నారు. ఈ ఇసుక దందా అంత ఎమ్మెల్యే కోన రఘుపతి కనుసన్నల్లోనే జరుగుతుంది అని బాపట్లలో చిన్న పిల్లాడిని అడిగిన చెబుతారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందా మీద తెలుగు దేశం పార్టీ పోరాటం కొనసాగిస్తాం. అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రెబ్యునల్ కి వెళ్ళి అయిన అపుతాం. గత తెలుగుదేశం ప్రభుత్వం లో భవన నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందిస్తే ఈ ప్రభుత్వం లో అందినకాడికి దోచుకొంటు నిర్మాణ రంగం మీద పెనుభారం మోపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందా ను ఆపేలా చర్యలు తీసుకోవాలని నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కనుమూరి సాంబమూర్తి రాజు, కావూరి శ్రీనివాసరెడ్డి, ఇనగంటి గాంధీ, గుడిపల్లి సాంబశివరావు, ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకట్రావు, మందపాటి అంద్రెయ, పరిశా రమేష్ గౌడ్, సూరగాని శేఖర్, మందపాటి ఆంద్రేయ, బొడ్డు గోవిందు, కుట్టుబోయిన రమేష్, అమృతరాజు, కుంచాల సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మహిళ 4.5 లక్షల పోగొట్టుకున్న వైనం

**జయభేరి, పల్నాడు :**

కొన్ని ఫేక్ సైట్లు ద్వారా తెలియక చాలా మంది అమాయకులు డబ్బులు పోగొట్టుకొని చేసేది ఏమి లేక పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిన దాఖలాలు ఎన్నో.. కొన్ని రికవరీ అయ్యాయి.. కొన్ని పెండింగ్ లోనే ఉన్నాయి. తాజాగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం గ్రామానికి చెందిన కొర్రపాటి రాజేశ్వరి రైలు ప్రయాణం కోసం రైలుకు సంబంధించిన వెబ్ సైట్ ఓపెన్ చేయగా అందులో టిక్కెట్ బుక్ చేసుకున్నది. వెంటనే డబ్బులు కట్ అయ్యినట్టు మెసేజ్ వచ్చినది.. టికెట్ రిజర్వ్ కాలేదు. ఆ డబ్బులు రిఫండ్ కోసం.. ఒక ఫోన్ నెంబర్ నుండి మెసేజ్ వచ్చినది. ఆ నెంబర్ కు బ్యాంక్ వివరాలు నమోదు చేయాలని.. తెలియక తన డీటెయిల్స్ అన్ని పంపగా తన ఖాతా నుండి తను ఊహించని రీతిలో అక్షరాల 4.5 లక్షల డబ్బు కట్ అయిన మెసేజ్ వచ్చింది. వెంటనే ఖాతాలో చూసుకొనగా డబ్బు కట్ అయ్యినట్టు చూడగానే.. మోసపోయానని తెలిసి సంబంధిత మాచవరం పోలీస్ స్టేషన్ కు వెళ్ళి చెప్పగా.. పోలిసులు కేసు నమోదు చేసారు. ఇలాంటి ఫేక్ సైట్ పట్ల చాలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని పోలీసులు తెలియజేయడం జరిగింది.

## ఆసియా కప్ కు అంతా సిద్ధం

**జయభేరి, ముంబై, ఆగస్టు 28 :**

క్రికెట్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. మరో రెండు రోజుల్లో ఆసియా కప్ 2023 ప్రారంభం కానుంది. ఆగస్టు 30వ తేదీన ఆరంభ పోరులో ఆతిధ్య పాకిస్తాన్ జట్టుతో నేపాల్ తలపడనుంది. ఇక ఈ టోర్నమెంట్‌కు హైలైట్‌గా మారిన భారత్, పాకిస్తాన్ హైవోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 2వ తేదీన జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఆసియా కప్ కోసం టీమిండియా జట్టు ఇప్పటికే బెంగళూరు క్యాంప్‌లో కఠోరంగా ప్రాక్టీస్ చేస్తోంది. ఇవన్నీ పక్కనపెడితే.. ఈ మెగా టోర్నీలో టీమిండియా తన మ్యాచ్‌లు.. శ్రీలంక పిచ్‌లపై ఆడనుంది. అక్కడి పిచ్‌లు స్లో మాత్రమే కాదు.. స్పిన్నర్లకు కూడా అనుకూలిస్తాయి. ఈ క్రమంలోనే ఆ పిచ్‌లపై కొందరు టీమిండియా బ్యాటర్ల గత రికార్డులు చెత్తగా ఉన్నాయి. వాళ్లు మరోసారి ఫ్లాప్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఈ టీమిండియా ఓపెనర్ బలహీనతలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయి. టర్నింగ్, పేస్‌కు అనుకూలించే పిచ్‌లపై గిల్‌కు చెత్త రికార్డు ఉంది. వెస్టిండీస్ పర్యటనలో అది కొట్టోచ్చినట్టు కనిపించింది. ముఖ్యంగా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లకు తన వికెట్ సమర్పించుకుంటున్నాడు గిల్. సాధారణంగా గిల్ ఫ్లాట్ పిచ్‌లపై చెలరేగి ఆడతాడు. ఇక ఆసియా కప్‌లో.. అదీనూ శ్రీలంకలో ఫ్లాట్ పిచ్‌లు లభించడం చాలా కష్టం.ఈ టీమిండియా ఆల్‌రౌండర్ ప్రస్తుతం పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. బంతితో అడపాదడపా రాణిస్తున్నా.. బ్యాట్‌తో పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20ల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. స్లో పిచ్‌లపై హార్దిక్ పెద్దగా పరుగులు చేయలేకపోతున్నాడు. శ్రీలంకలో అన్నీ స్లోపిచ్‌లు ఉండే అవకాశం ఉండటంతో.. హార్దిక్ ఫెయిల్ అయ్యే ఛాన్స్ ఉంది.ఈ ఇద్దరు ప్లేయర్స్.. ప్రస్తుతం గాయం నుంచి కోలుకున్నారు. పూర్తిగా ఫిట్‌నెస్ సాధించినప్పటికీ.. ఎలాంటి ప్రాక్టిస్ మ్యాచ్ ఆడకుండానే ఆసియా కప్‌లో ఆడనున్నారు. ఈ ఇద్దరూ ప్రధాన ఆటగాళ్లు కావడంతో.. ఎలా రాణిస్తారన్నది ఇప్పుడు అందరిలోనూ మెదులుతున్న ప్రశ్న.వన్డే ఫార్మాట్ లో ఈ ఆటగాడు ఇప్పటికీ సరైన ప్రదర్శన ఇవ్వలేదు. పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. మరి ఆసియా కప్‌లో ఎలా ఆడతాడో చూడాలి. రోహిత్, కోహ్లీ.. మినహా మిగిలిన ప్లేయర్స్‌లో యెవరు ఎప్పుడు ఎలా ఆడతారో చెప్పడానికి కూడా కష్టమే. ఇక హైదరాబాద్ ప్లేయర్ తిలక్ వర్మకు తుది జట్టులో చోటు దొరకడం తక్కువే.

### ఇక నుండి ఆంధ్రప్రదేశ్ సచివాలయాల్లోనే ఓపెన్ టెన్త్.. ఇంటర్ అడ్మిషన్లు..

# ఇకపై ఫ్రీ ఆన్‌లైన్ క్లాసెస్

**జయభేరి, అమరావతి :**




చదువుకోవాలని ఆశ ఉన్నా.. వివిధ కారణాల వల్ల బడి ఈడు దాటిపోయిన వారికోసం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు అవకాశం కల్పిస్తుంది. 14 ఏళ్లు దాటిన వారు నేరుగా అడ్మిషన్లు తీసుకుని టెన్త్ లేదా ఇంటర్ పరీక్షలకు హాజరుకావచ్చు. వివిధ కారణాలతో బడికి వెళ్లలేకపోయినా, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ మంచి అవకాశంగా అధికారులు చెబుతున్నారు. అయితే ఆయా తరగతుల్లో ప్రవేశాలకు ఇప్పటివరకూ ఆన్ లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.టెన్త్ లేదా ఇంటర్‌కు అప్లై చేసుకుని అడ్మిషన్ తీసుకోవలసి ఉంటుంది. ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి చదువులేని వారు కూడా నేరుగా పదో తరగతి అడ్మిషన్ తీసుకోవచ్చు. ఇక టెన్త్ పాసయిన వారు ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ తీసుకునే అవకాశం ఉంది. తాజాగా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు తీసుకోనే వారికోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. నేరుగా సచివాలయాల్లోనే రిజిస్టర్ చేసుకుని అడ్మిషన్ తీసుకునే అవకాశం కల్పించింది. ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ ఎలా తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ తీసుకోవలసి ఉంటుంది. దీనికోసం ఓపెన్ స్కూల్ సొసైటీ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం అయింది. ఎలాంటి అదనపు ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 15 వ తేదీ వరకూ గడువు ఉంది. అదనపు రుసుంతో కలిపి అక్టోబర్ 5వ తేదీ వరకూ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటివరకూ కాస్త కంప్యూటర్ నాలెడ్జి ఉన్నవారు మాత్రమే అడ్మిషన్ల కోసం నేరుగా దరఖాస్తు చేసుకునేవారు. ఈ ఏడాది నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా అడ్మిషన్లు పొందేలా ఏర్పాట్లు చేసారు. దీనికోసం గ్రామ, వార్డు సచివాలయాల శాఖతో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక పీఠం ఒప్పందం చేసుకుంది. సార్వత్రిక పీఠం ద్వారా పదో తరగతి,టెన్త్ అడ్మిషన్లు తీసుకోవాలనుకునే వారు దగ్గర్లోని గ్రామ లేదా వార్డు సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల కోసం మొదటిసారి ఆన్ లైన్‌లో ఫ్రీ కోచింగ్ పదో తరగతి, ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత ఆన్ లైన్ లోనే వాటిని పరిశీలించి అర్హులైన వారికి అడ్మిషన్లు ఇస్తారు. ఇలా అడ్మిషన్లు పొందిన వారికోసం ఈ ఏడాది ఓపెన్ స్కూల్ సొసైటీ అఫీషియల్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ పాఠాల బోధన వీడియోలను ఉంచనున్నట్లు సార్వత్రిక పీఠం అధికారులు తెలిపారు. ఈ పాఠాలను నేర్చుకోవడం ద్వారా పరీక్షలకు హాజరుకావడం సులువుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# అజ్ఞానాన్ని పారద్రోలే జ్ఞానామృతవని మాతృభాష

**జయభేరి:**







ఏ భాషకీ లేని ఖ్యాతిని గడించి దేశ భాషలందు తెలుగు లెస్స అనిపించుకుంది మన మాతృభాష.. గిడుగు వెంకట రామమూర్తి (1863, 1940) ఆధునిక తెలుగు భాషానిర్మాతల్లో ముఖ్యుడు. ఉపాధ్యాయుడు, చరిత్ర, శాసన పరిశోధకుడు, వక్త, విద్యావేత్త. ఆయన జయంతినాడు (ఆగస్ట్ 29) మనం తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులని చెప్పదగ్గ ముగ్గురిలో.. వీరేశలింగం, గురజాడలతో పాటు గిడుగు కూడా ఒకరు. ఆయన తన జీవితకాలంలో అనేక జీవితాలపాటు చేయవలసిన మహోద్యమాలెన్నో చేపట్టారు. వాటిలో కొన్ని ఆయన జీవితకాలంలోనే ఫలితాలివ్వడం మొదలుపెట్టాయి. కొన్ని మహోద్యమాల ప్రాశస్త్యాన్ని అర్థం చేసుకోగలిగే స్థితికి జాతి ఇంకా పరిణతి చెందలేదు. గిడుగు వారు అప్పటి మద్రాసు ప్రావిన్సులోని పూర్వపు గంజాం జిల్లాకీ, ఇప్పటి శ్రీకాకుళం జిల్లాకి చెందిన పర్వతాల పేట గ్రామంలో జన్మించారు. 1880లో పర్లాకిమిడి సంస్థానంలో ఉపాధ్యాయుడిగా వృత్తి జీవితం మొదలుపెట్టారు. అప్పటినుంచి 1911 దాకా పర్లాకిమిడి సంస్థానంలో విద్యకి సంబంధించిన వివిధ బాధ్యతలు నెరవేర్చారు. పదవీ విరమణ తరువాత కూడా 1911 నుంచి 1936 దాకా పర్లాకిమిడిలోనే ఉంటూ మొత్తం ఆంధ్రదేశమంతా సంచరిస్తూ భాష, విద్య, శాసన పరిశోధన, చరిత్ర పరిశోధనలకు సంబంధించిన ఎన్నో ఉద్యమాలు తలకెత్తుకున్నారు. మధ్యలో 191314 కాలంలో విజయనగరంలో విజయనగరం సంస్థానంలో ఉద్యోగం చేసారు. 1936లో బ్రిటిష్ ప్రభుత్వం ఒరిస్సాకు ప్రత్యేక ప్రావిన్సును ఏరాటు చేస్తూ తెలుగు వాళ్ళు అత్యధికంగా ఉన్న పర్లాకిమిడిని కూడా ఒరిస్సా రాష్ట్రంలో కలపడానికి నిర్ణయించినప్పుడు, ఆ నిర్ణయం పట్ల అసమ్మతి ప్రకటిస్తూ రాజమండ్రి వచ్చేసారు. అప్పటినుంచి తాను స్వర్గస్తులయ్యేదాకా నాలుగేళ్ళ పాటు రాజమండ్రిలోనే కడపటిరోజులు గడిపారు. తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి. గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారం లోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. తెలుగునాట వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైన గిడుగు రామమూర్తి జయంతి రోజును తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న రాష్ట్ర తెలుగువారందరికీ శుభాకాంక్షలు. తెలియజేస్తూ వాడుకలోని తెలుగు భాష ద్వారా ప్రపంచ సాహిత్యం, చరిత్ర, విజ్ఞానం సామాన్యుల చేతికి వచ్చేందుకు మూల కారణం రామమూర్తి. ప్రజలలో అక్షరాస్యత పెరగాలంటే మాతృభాషలోనే బోధన జరగాలని విశ్వసించారు రామమూర్తిగారు. అందుకే ఏకంగా గిరిజన భాషా మాధ్యమంలో ఒక పాఠశాలనే తెరిచారాయన.

బోధనా భాషగా, పాలనా భాషగా ఉన్నప్పుడు ఏ భాషకైనా మరింత రాణింపు ఉంటుంది. మన అమ్మ భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వారిపైనా ఉంది. "మా పిల్లలకు తెలుగు రాదు" అని సగర్వంగా చెప్పుకుంటున్న తల్లిదండ్రులను చూసి, కాళోజీ ఇలా అన్నారు. " తెలుగు బిడ్డ వయ్యి తెలుగు రాదంచును సిగ్గు లేక నింక చెప్పుటెందుకురా! అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా! " అని ధర్మాగ్రహం వ్యక్తం చేశారు. నానాటికీ ఈ తరానికి తల్లి భాష దూరం అవుతుంది. తెలుగుదనం మన జీవనశైలిలో భాగమై, భాష వ్యావహారికంలో నిత్య మిళితమై కొనసాగినంతా కాలం తేట తెలుగు దేదీప్యమానంగా విరాజిల్లుతుంది. అందుకే గిడుగు రామ్మూర్తి జయంతి ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నాము.

**- ఆలేటి రమేశ్**
**ప్రజా సంబంధాల అధికారి**
**9948798982.**

### ఏసీబీ అధికారులను చూసి పరుగులు పెట్టిన

# లంచగొండి అధికారి



**జయభేరి, పార్వతీపురం :**

వెంటపడ్డ ఏసీబీ సీఐని కారుతో ఢీ కొట్టిన వైనం లంచం సొమ్మును పొలంలో విసిరేసి పరారైన విద్యుత్ శాఖ ఏఈ పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో ఘటన.. అన్నదాతను లంచం కోసం వేధించిన విద్యుత్ శాఖ ఉద్యోగి ఒకరు రాత్రిపూట దొంగలాగా పరుగెత్తాడు.. పొలంలో పడుతూ లేస్తూ కాళ్లకు బుద్ధి చెప్పాడు. ముచ్చటపడి కొనుక్కున్న కారును పొలంలో వదిలేసి.. కొద్ది క్షణాల క్రితం తీసుకున్న లంచం సొమ్మును పారేసి పరారయ్యాడు. ఆంధ్రప్రదేశ్ లోని పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో ఆదివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం. జిల్లాలోని ములక్కాయవలస గ్రామానికి చెందిన రైతు డి.ఈశ్వరరావు తన పొలానికి విద్యుత్ కనెక్షన్ కోసం ఏఈ శాంతారావును ఆశ్రయించారు. ఇందుకు శాంతారావు రూ.60 వేలు లంచం డిమాండ్ చేశాడు. దరఖాస్తు కోసం రూ.4 వేలు ఫోన్ పే చేసిన ఈశ్వరరావు.. అడ్వాన్స్ గా రూ.20 వేలు శాంతారావుకు ముట్టజెప్పాడు.

మిగతా సొమ్ము ఇస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇస్తానంటూ తేల్చి చెప్పాడు. దీంతో ఈశ్వరరావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అధికారుల సూచనల ప్రకారం ఏఈ శాంతారావును తన పొలం వద్దకు పిలిచి మిగతా రూ.40 వేలు అందజేశాడు. ప్లాన్ ప్రకారం ఏసీబీ డీఎస్పీ రామచంద్రరావు, సీఐ టి.శ్రీనివాసరావులు బైక్ పై అక్కడికి చేరుకున్నారు. కారులో కూర్చుని డబ్బులు లెక్కపెట్టుకుంటున్న కాంతారావు ఏసీబీ అధికారులను చూసి కంగుతిన్నాడు. చేతిలో సొమ్మును బయటకు విసిరేసి, కారును స్టార్ట్ చేసి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. బైక్ పై వెంబడించిన సీఐ శ్రీనివాసరావును ఢీ కొట్టి కారును పొలంలోకి మళ్లించాడు. పొలంలో కారు ఆగడంతో కిందకు దిగి కాళ్లకు బుద్ధి చెప్పాడు. కారు ఢీ కొట్టడంతో కిందపడ్డ ఎస్సైకి తీవ్ర గాయాలయ్యాయని, ఆయనను వెంటనే ఆసుపత్రిలో చేర్పించామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఏఈ శాంతారావును వెంటనే లొంగిపోవాల్సిందిగా సూచించాలంటూ విద్యుత్ శాఖ ఎస్ఈకి ఫోన్ లో సమాచారం అందించామన్నారు.




## ఆన్ లైన్ యాప్ మాయ..

### మూడు కోట్లు మోసపోయిన బాధితులు

**జయభేరి, తూర్పుగోదావరి :**

ప్రధాని మోదీ సంతకంతో కూడిన లేఖ ఉన్న ఆన్‌లైన్ యాప్‌లో రూ.3 కోట్లు స్వాహా కావడంతో బాధితులు లబోదిబోమం టున్నారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలంలో ఆన్‌లైన్ లింక్ యాప్ సేవలు ప్రారంభించింది.

రూ.18 వేలు డిపాజిట్ చేస్తే కంపెనీ లాభాల నుంచి ఏడాది పాటు నెలకు రూ.475 జమ చేస్తామని, ఏడాది పూర్తయ్యాక, రూ.18 వేలూ తిరిగి చెల్లిస్తామని ఎరవేసింది. చాలామందికి రెండు నెలలు అలాగే చెల్లించింది.

నమ్మకం కుదరడంతో వేలాది మంది యాప్‌లో చేరారు. ఇదే అదనుగా గురువారం కంపెనీ మరో ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. 50 వేలు డిపాజిట్ చేస్తే ఒక్క రోజులోనే 50 వేలు (మొత్తం రూ.లక్ష) తిరిగి చెల్లిస్తామని తెలిపింది.

దాంతో యాప్‌లో ఉన్న చాలా మంది రూ.50 వేల చొప్పున రూ.3 కోట్ల వరకూ చెల్లించినట్టు సమాచారం. అయితే, శుక్రవారం ఈ సొమ్ము తిరిగి రాకపోవడంతో బాధితులు కంగుతిన్నారు. చెన్నై నుంచి కోల్‌కతాకు బంగాళదుంప చిప్స్ లోడుతో వెళ్తున్న మార్కన్స్‌సంస్థ కంటైనర్‌ను నిలిపివేశారు.

తమకు సొమ్ము చెల్లించే వరకూ వదిలేది లేదంటూ.. నల్లజర్ల పోలీసులకు దానిని అప్పగించారు. ఫిర్యాదు అందజేశారు. యాప్‌లో ప్రధాని ఇచ్చినట్టు లేఖ చూసి మోసపోయామని వాపోయారు.

## బంధం అలా ముగిసింది!



దివంగత అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ హిందీ చిత్రసీమలో వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇటీవల ఓటీటీలో విడుదలైన 'బవాల్' చిత్రంలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ టాక్‌షోలో పాల్గొన్న ఆమె తన తొలి ప్రేమ అనుభవాల గురించి చెప్పింది. కొద్ది కాలంలోనే తమ బంధం ముగిసిపోవడానికి కారణమేమిటో తెలిపింది. 'ఏమాత్రం పరిణితి లేని వయసు కావడంతో మేమిద్దరం ఓ కన్ఫ్యూజన్‌లో ఉండేవాళ్లం. ప్రేమలో ఇద్దరం నిజాయితీగా లేమని, అబద్దాలతోనే బంధాన్ని కొనసాగిస్తున్నామని తెలుసుకున్నాం. అదే సమయంలో నా పేరెంట్స్ కూడా చదువు మీద దృష్టి పెట్టాలని గట్టిగా మందలించారు. వారు చెప్పినట్లుగా ఉంటే భవిష్యత్తు బాగుంటుందని అర్థమైంది. దాంతో ఆ అబ్బాయితో తెగతెంపులు చేసుకున్నా' అని జాన్వీకపూర్ చెప్పకొచ్చింది. అయితే తాను ప్రేమించిన అబ్బాయి గురించి కానీ, ఆ సమయంలో తన వయసు గురించి కానీ జాన్వీకపూర్ ఎలాంటి వివరాలను వెల్లడించలేదు. ప్రస్తుతం జాన్వీకపూర్ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.



## "రాక్షస కావ్యం" విలన్స్ ఆంథెమ్ రిలీజ్

నవీన్ బేతిగంటి, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "రాక్షస కావ్యం". ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్స్ లో దాము రెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు. నవీన్ రెడ్డి, వసుందర దేవి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. "రాక్షస కావ్యం" చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు. సోమవారం ఈ సినిమా నుంచి విలన్స్ ఆంథెమ్ ను రిలీజ్ చేశారు. కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ ప్రమోషనల్ సాంగ్ కు ఆర్.ఆర్ ధ్రువన్ ట్యూన్ కంపోజ్ చేశారు. ముగ్గురు టాప్ సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, రామ్ మిర్యాల, మంగ్లీ ఈ పాటను పాడారు. డీలో డిల్లెలో డీలో డిల్లెలో హీరో ఎవడు విలన్ ఎవడు జిందగీలో...డీలో డిల్లెలో డీలో డిల్లెలో..సెడ్డోడెవడు మంచోడెవడు బోలో బోలో... అంటూ మనుషుల వ్యక్తిత్వాలను ప్రశ్నిస్తూ అర్థవంతమైన లిరిక్స్ తో సాగుతుందీ పాట. విలన్స్ గురించి ప్రత్యేకంగా ఈ పాటను డిజైన్ చేయడం విశేషం. మైథాలజీని నేటి సామాజిక పరిస్థితులకు అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా "రాక్షస కావ్యం" ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు. నటీనటులు నవీన్ బేతిగంటి, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి, యాదమ్మ రాజు, శివరాత్రి రాజు, ప్రవీణ్ దాచరం, కోట సందీప్, విజయ్ అంబయ్య, వినయ్ కుమార్ పర్రి తదితరులు.

## రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి.. ఐ లవ్ యు లిరికల్ సాంగ్



తన్విక అండ్ మోక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్ గా రూపొందుతున్న చిత్రం 'రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి'. సత్య రాజ్ దర్శకునిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్న "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్రం నుండి యువత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న "ఐ లవ్ యు" లిరికల్ సాంగ్ విడుదలైంది. ఈ పాట మధురమైన సంగీతం, చక్కని సాహిత్యంతో హృదయాలను ఆకర్షిస్తుంది. రెహమాన్ రచించిన ఈ చిత్ర గీతాన్ని యాజిన్ నిజర్, నూతన్ మోహన్ పాడారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి ఈ చిత్రానికి సంగీత దర్శకత్వం చేయటం విశేషం. "ఐ లవ్ యు" అనే పాట చిత్ర బృందం యొక్క అంకితభావం మరియు కృషికి నిదర్శనం. చిత్ర నాయికా నాయకులపై చిత్రీకరించ బడ్డ ఈ గీతం యువతరం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి" చిత్ర కథాంశం, ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. ఈ పాట విడుదలకు ముందే విడుదల అయిన రాజుగారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి టీజర్ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రేక్షకులలో ఈ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేయడానికి ఈ చిత్రం యొక్క ట్రైలర్ త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రం కొద్ది రోజులలో థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధ మవుతోంది.

## ప్రతినిధి 2 షూటింగ్ ప్రారంభం




హీరో నారా రోహిత్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి 2' తో గ్రాండ్ గా కమ్ బ్యాక్ ఇస్తున్నారు. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సక్సెస్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి' సిరీస్ నుండి రెండవ ఫ్రాంచైజీగా వస్తున్న ఈ చిత్రానికి "One man will stand again, against all odds" అనేది క్యాప్షన్. ఈ రోజు ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్ లో ప్రారంభమైయింది. హీరో నారా రోహిత్ పై కీలకమైన సన్నివేశాలని చిత్రీకరిస్తున్నారు. ప్రతినిధి 2 కోసం బిగ్ స్పాన్ వున్న కథను ఎంచుకున్నారు నారా రోహిత్. ఈ సినిమా ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది. కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, కొండకళ్ల రాజేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. యువ సంచలనం మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తుండగా, నాని చమిడిశెట్టి సినిమాటోగ్రాఫర్ గా పని చేస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటర్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రం 2024 జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: నారా రోహిత్



## 'తిరగబడరసామీ' టీజర్ చూస్తుంటే యాక్షన్ ఇరగదీసినట్లు కనిపిస్తోంది



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇదివరకే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేసింది. ఈరోజు స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ చిత్రం టీజర్ లాంచ్ చేశారు. హీరో రాజ్ తరుణ్ ఇందులో వైలెన్స్ కు వ్యతిరేకంగా ఉండే అమాయకమైన కుర్రాడు. అయితే, అతను ప్రేమించే అమ్మాయికి వైలెన్స్ అంటే ఇష్టం. ఆసక్తికరమైన విషయమేమిటంటే వీరిద్దరూ నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమానులే. పరిస్థితులు అతని ట్రాక్ మార్చడానికి, హింసాత్మక మార్గాన్ని తీసుకోవాలని ప్రేరేపిస్తాయి. దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే కథను ఎంచుకున్నారు. అందమైన ప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, ఫన్, మాస్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. తన వాళ్ళ కోసం తన మార్గాన్ని మార్చే అమాయక యువకుడి పాత్రలో రాజ్ తరుణ్ యాప్ట్ గా కనిపించారు. హీరోయిన్ గా నటించిన మాల్వీ మల్హోత్రా అందంగా కనిపించింది. తను కొన్ని స్టంట్స్ కూడా చేసింది. మకరంద్ దేశ్‌పాండే విలన్ పాత్రలో కనిపించడం ఆసక్తికరం. మన్నారా చోప్రా కీలక పాత్ర పోషించింది. ఈ చిత్రానికి జెబి సంగీతం అందిస్తున్నారు. జవహర్ రెడ్డి కెమెరామెన్ గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్. భాష్యశ్రీ డైలాగ్స్ అందిస్తున్నారు. సినిమా ప్రిమైజ్ పరిచయం చేసే టీజర్ కూల్ అండ్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. త్వరలోనే సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఏఎస్ రవికుమార్ చౌదరి పిల్లా నువ్వు లేని జీవితం లాంటి హిట్ చిత్రాలని అందించిన మా దర్శకుడు. అలాగే రాజ్ తరుణ్ ఉయ్యాలా జంపాల, సినిమా చూపిస్తా మావా లాంటి ఎన్నో సూపర్ హిట్లు ఇచ్చారు. రాజ్ తరుణ్ ఎక్స్ టార్డినరీ ఆర్టిస్ట్. ఈ టీజర్ చూస్తుంటే అండర్ ప్లే పాత్ర చేసి ఫైనల్ గా తిరగబడరసామీ అని క్లైమాక్స్ లో ఇరగదీసినట్లు అర్థమౌతుంది. ఎంటర్ టైమెంట్ సినిమా అనుకున్నాను. టీజర్ చూస్తుంటే ఫుల్ మాస్ సినిమాలా వుంది. రాజ్ తరుణ్, రవి కుమార్ కమ్ బ్యాక్. టీం అందరికీ ఆల్ ది బెస్ట్'' తెలిపారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. దర్శకుడు రవికుమార్ చౌదరి గారు ఈ సినిమాతో నాలో కొత్త కోణం చూపించారు. నేను చిన్నచిన్నగా తప్పితే యాక్షన్ పెద్దగా ఎపుడూ చేయలేదు. క్లైమాక్స్ షూట్ చేసినప్పుడు కూడా అడిగాను. ఇంతసేపు సైలెంట్ గా వున్నావ్ కాబట్టి ఎప్పుడో ఒకసారి పేలాల్సిందే అని చెప్పారు (నవ్వుతూ). సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. త్వరలోనే విడుదల చేస్తాం. మీ అందరికీ నచ్చుతుంది. దయచేసి అందరూ థియేటర్స్ లోనే చూడాలి. డోంట్ యంకరేజ్ పైరసీ'' అన్నారు. ఏఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత నాకు మళ్ళీ రీబర్త్ ఇస్తున్న మా నిర్మాత శివకుమార్ గారికి ధన్యవాదాలు. ఈ సినిమా తర్వాత రాజ్ తరుణ్ తెలుగు ఇండస్ట్రీలో మరో యాక్షన్ హీరో అవుతారు. ఇది నా ప్రామిస్. ఇందులో సందేహం లేదు. తను డైరెక్టర్ ఆర్టిస్ట్. అలాగే మాల్వి మల్హోత్రా, మన్నారా చోప్రా మంచి పాత్రలు చేశారు. జెబీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.'' తెలిపారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ.. దిల్ రాజుది గోల్డెన్ హ్యాండ్. ఆయన టీజర్ లాంచ్ చేసి ప్రమోషన్స్ ని మొదలుపెట్టడం చాలా అనందంగా వుంది. వారికి ధన్యవాదాలు. దర్శకుడు రవి కుమార్ చౌదరి ఈ కథ చెప్పిన వెంటనే నచ్చేసింది. ఈ కథ ఎంత చక్కగా చెప్పారో దాని వంద రెట్లు అద్భుతంగా సినిమాని తీశారు. నేను చేసిన చిత్రాల్లో సూర్య వెర్సస్ సూర్య నా మనసుకు దగ్గరైన చిత్రం. ఆ టీంతో మరో పది సినిమాలు చేయడానికి సిద్ధంగా వుంటాను. అదే విధంగా ఈ సినిమా టీంతో కూడా రెడీగా వుంటాను. కొబ్బరికాయ కొట్టినపుడు ఎంత సంతోషంగా ఉంటామో గుమ్మడికాయ కొట్టినప్పుడు కూడా అదే సంతోషం వుంటే సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుంది. జెబీ మంచి మ్యూజిక్ ఇచ్చారు. డీవోపీ జవహర్ రెడ్డి ప్రాణం పెట్టి ఈ సినిమా తీశారు. మాల్వి చక్కని నటన కనబరిచింది. మకరంద్ దేశ్‌పాండే ఈ సినిమా మరో ఎసెట్. అలాగే మన్నారా చోప్రా పాత్ర కూడా కీలకంగా వుంటుంది. నిఖిల్ తో ఎలాంటి ఎటాచ్మెంట్ వుందో రాజ్ తరుణ్ తో కూడా అలంటి అనుబంధం వుంది. రాబోయే రోజుల్లో పాన్ ఇండియా కంటెంట్ తో కలసి పని చేస్తాం. 'తిరగబడరసామీ' లో పని చేసిన అందరికీ ధన్యవాదాలు'' తెలిపారు. మన్నారా చోప్రా మాట్లాడుతూ.. ఈ సినిమాలో అవకాశం ఇచిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇందులో మొదటిసారి నెగిటివ్ రోల్ లో కనిపిస్తాను. పాత్ర చాలా ఆసక్తికరంగా వుంటుంది. ఇందులో మంచి డ్యాన్సింగ్ నెంబర్ కూడా వుంది. రాజ్ తరుణ్ చాలా సపోర్టివ్ గా వుంటారు. చిత్ర యూనిట్ అందరికీ థాంక్స్'' తెలిపారు. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ.. 'తిరగబడరసామీ' నిర్మాత మాకు స్నేహితులు. చాలా ఎంపికగా సినిమాలు చేస్తారు. దర్శకుడు రవికుమార్ చౌదరి నా ఫేవరేట్ డైరెక్టర్. రాజ్ తరుణ్ మాకు సినిమా చుపిస్తామా లాంటి మంచి విజయాన్ని ఇచ్చిన హీరో. తన విజయాన్ని నేను ఎంతగానో ఆస్వాదిస్తాను. ఈ సినిమాతో పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. దర్శకుడు రవికుమార్ గారు చాలా మంచి పాయింట్ తో తిరగబడరసామీ' చేశారు. సినిమా అద్భుతంగా వచ్చింది. రాజ్ తరుణ్ కొత్త కోణంలో కనిపిస్తున్నారు. ఈ సినిమా కూడా 'యజ్ఞం'లా చాలా పెద్ద హిట్ అవుతుంది'' అన్నారు. తాగుబోతు రమేష్.. దర్శకుడు రవి కుమార్ చౌదరి గారు ఇండస్ట్రీలోని కమర్షియల్ డైరెక్టర్స్ లో టాప్ 3లో వుంటారు. ఆయనతో పని చేస్తే కమర్షియల్ పల్స్ తెలుస్తుంది. ఆయన దర్శకత్వంలో పని చేయడం అనందంగా వుంది. రాజ్ తరుణ్ గారితో పని చేయడం చాలా అనందంగా వుంటుంది. సినిమా చాలా అద్భుతంగా వుంటుంది. మీ అందరికీ నచ్చుతుంది'' అన్నారు. తారాగణం: రాజ్ తరుణ్ , మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘు బాబు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com